క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల, కొత్తపల్లి గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం బాధితుల ఇంటికి వెళ్లి కాంగ్రెస్ నాయకులు అందించారు. రెంజర్లలో నలుగురికి కలిపి రూ. లక్షా 42 వేలు, కొత్తపల్లిలో నలుగురికి కలిపి రూ. లక్షా 21 వేల మంజూరైన చెక్కులను నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ జైడి రవి, నాయకులు రాజన్న, షరీఫ్, రమేశ్, రాజారెడ్డి, తిరుపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హాసాకొత్తూర్‌లో..



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ గ్రామంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందించారు.గ్రామంలో ఆరుగురు బాధితులకు కలిపి రూ.90 వేలు మంజూరైన చెక్కులను నాయకులు అందించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి బి. వేణు యాదవ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, నాయకులు రేవతి గంగాధర్, ఏనుగు మనోహర్, ఎడ్ల శ్రీకాంత్, మోహన్ నాయక్, మోదిని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలో 44 మందికి కలిపి మంజూరైన రూ. 11లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు అందిదంచారు. బీజేపీ నాయకులు ఆకుల శ్రీను, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారి వ్యవస్థ నిర్మూలనతోనే కుల నిర్మూలన



రుద్రూర్: పెట్టుబడిదారి వ్యవస్థ నిర్మూలనతోనే కుల నిర్మూలన జరుగుతుందని సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ అన్నారు. రుద్రూర్ మండలం రాణంపల్లి గ్రామంలో మంగళవారం కుల నిర్మూలన ప్రచార సదస్సులో ఆయన మాట్లాడారు. సమావేశంలో వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు నగేష్, అశోక్, లాలయ్య, అంజాద్, , సంధ్య, సరూప, సవిత, రేణుక,నాగమణి, మంజుల, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యం వైపు రైతులు దృష్టిసారించాలి



బోధన్: ప్రకృతి సేద్యం రైతులు వైపు దృష్టిసారించాలని బీకేఎస్ (భారతీయ కిసాన్ సంఘ్) జాతీయ అధ్యక్షుడు కొండెల సాయిరెడ్డి అన్నారు. మంగళవారం ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ శివారులో స్థానిక ఆదర్శ రైతు పాపరావు సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన సందర్శించారు.ఈ క్షేత్రం సేంద్రియ ఎరువుల ద్వారా సాగు చేసి వివిధ పంటలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సాయిరెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందన్నారు. ఆదర్శ రైతు పాపరావు, బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీ మాజీ డిప్యూటీ జనరల్ మేనేజర్ దశరథ్‌రెడ్డి, ఫార్మర్ అండ్ ఫుడ్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వాసుదేవరావు ఉన్నారు.

2న మంగిరాములు మహరాజ్ అనుష్ఠాన దీక్ష



నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండల కేంద్రానికి సమీపంలో శ్రీ కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు పరమహంస పరివ్రాజక బాలయోగి మంగి రాములు మహరాజ్ లోక కల్యాణార్థం విజయ దశమి రోజున గురువారం అనుష్ఠాన దీక్ష ప్రారంభిస్తారు. గత 39 సంవత్సరాలుగా విజయ దశమి రోజున దీక్షలోకి వెళ్లి 41 రోజులు దీక్ష చేపట్టి కార్తీక పౌర్ణమి రోజున దీక్ష విరమించడం ఆనవాయితీగా మారింది. ఈ సందర్భంగా ఆశ్రమంలో పెద్ద ఎత్తున జాతర జరుగుతుంది. కాగా ఈ సారి గురువారం 40వ అనుష్ఠాన దీక్ష విజయ దశమి పర్వదినం రోజున ఉదయం 9.45 గంటలకు దీక్ష ప్రారంభిస్తారని ఆశ్రమ కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



రుద్రూర్ మండల సమీకృత కార్యాలయంలో..



ఆర్మూర్‌లోని హుస్నాబాద్ కాలనీలో బతుకమ్మలతో మహిళలు



డొంకేశ్వర్ మండల కేంద్రంలో..



ఐర్లాండ్ దేశంలో ..తెలుగువారు

ఆర్మూర్‌టౌన్/వేల్పూర్/రుద్రూర్/డొంకేశ్వర్ : బతుకమ్మ వేడుకలను ఘనంగా పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ మహిళలు నృత్యాలు చేశారు. అనంతరం సమీపంలో చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.వేల్పూర్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి సేవాభారతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాలలో ఉత్తమ బతుకమ్మలను రూపొందించిన మహిళలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి బహుమతులు అందజేశారు.వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ గ్రామంలో బహుజన బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రి బాయిపూలే, బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలు ఉంచి బహుజన బతుకమ్మ పాటలు పాడారు. ఐర్లాండ్ దేశంలో తెలుగువారం భక్తిశ్రద్ధలతో సద్దుల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.రుద్రూర్ మండల సమీకృత కార్యాలయంలో మంగళవారం సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.



అలరించిన జబర్దస్త్ ఆర్టిస్టులు

ఆర్మూర్ టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని కింది బజార్లో మంగళవారం సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జబర్దస్త్ ప్రోగ్రాం ఆర్టిస్టులు అలరించారు. ఆర్టిస్టు బుల్లెట్ భాస్కర్, నరేష్ తమ నటనతో అలరించారు. సేవ్ లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ సాయి ప్రభాస్, ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్, కాలనీవాసులు తదితరులున్నారు.

ఆకట్టుకున్న తెప్పోత్సవం



నవీపేట: మండలంలోని జన్నేపల్లి గ్రామంలోని మైనంపల్లి గెస్ట్‌హౌస్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన తెప్పోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ తెప్పోత్సవ వేడుకలను నిర్వహిస్తారు. ఈ వేడుకలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

చేనేతపై శిక్షణ ఇవ్వాలి



రుద్రూర్ : చేనేత వృత్తిపై ఆసక్తి ఉన్న మహిళ లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఇ వ్వాలని బోధన్ చేనేత సహకార సంఘం మ హాజన సభలో తీర్మానించారు. రుద్రూర్ మండల కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం సంఘ అధ్యక్షుడు మోత్కురి నారాయణ అధ్యక్షతన మహాజన సభను నిర్వహించారు. ఆరునెలల ఆదాయ, వ్యవహారాలను మేనేజర్ నాగరాజు వివరించారు. మాజీ అధ్యక్షుడు ఎంబరి సాయిలు, మాజీ ఉపాధ్యాక్షుడు సాయిలు, డైరెక్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సత్తా చూపాలి

రుద్రూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి బీజేపీ అభ్యర్థులు విజయం సాధించి సత్తా చూపాలని జిల్లా బీజేపీ నాయకుడు, దిశా కమిటీ సభ్యుడు కొండా ఆశన్న అన్నారు. కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు ఎముల నవీన్‌కుమార్ అధ్యక్షతన ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆశన్న మాట్లాడుతూ.పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అనంతరం ఆశన్నను నాయకులు ఘనంగా సన్మానించారు.

ఎస్సీ మహిళకే తొలి పీఠం

- డొంకేశ్వర్‌కు మొదటిసారి జరగనున్న ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- ఊహించని రిజర్వేషన్లతో గల్లంతైన ఆశావహుల ఆశలు



డొంకేశ్వర్(ఆర్మూర్): కొత్తగా ఏర్పడిన డొంకేశ్వర్ మండలానికి తొలిసారిగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్ని కలు జరగనున్నాయి. ఎవరూ ఊహించని విధంగా రెండు స్థానాలు ఎస్సీ మహిళకే రిజర్వు అయ్యాయి. దీంతో డొంకేశ్వర్ తొలి పీఠాన్ని ఎస్సీ మహిళనే దక్కించుకోనుంది. ఇన్ని రోజుల పాటు రిజర్వేషన్లపై ఆశలు పెంచుకున్న ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారికి నిరాశే ఎదురైంది. ఆశావహుల్లో సీన్ రివర్స్ కావడంతో ఆయా రాజకీయ పార్టీలు కొత్త అభ్యర్థులను వెతికే పనిలో నిమగ్నయ్యాయి. మండల కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో ప్రజలతో పరిచయాలున్న వారితో సంప్రదింపులు చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ కూడా రావడంతో ఎవరిని పోటీలోకి దింపితే బాగుంటుందని బేరీజు చేసుకుంటున్నారు. కొంతమందికి ఊహించని విధంగా రిజర్వేషన్లు అనుకూలంగా రావడంతో కొత్త ఆశవాహులు పోటీకి సై అంటున్నారు. అదే విధంగా డొంకేశ్వర్ మండల కేంద్రంలో ప్రభావిత సర్పంచ్ స్థానానికి పోటీ చేసేందుకు ఆశావహులు సిద్ధమవుతున్నారు. బీసీ జనరల్ రిజర్వేషన్ రావడంతో పోటీ అధికంగా ఉంది.

దళితులను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి


రుద్రూర్: పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామంలో దళితులను అవమానపరిచిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్వాల నర్సయ్య, కొండ గంగాధర్ డిమాండ్ చేశారు. హెగ్డోలి గ్రామంలో మంగళవారం కుల వివక్ష పోరాట సమితి జిల్లా కమిటి సభ్యులు పర్యటించారు. ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం దళిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ ఏరియా కన్వీనర్ ఇందూర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

గాంధీ జయంతి రోజు మాంసం విక్రయిస్తే చర్యలు

ఆర్మూర్‌టౌన్: అక్టోబర్ 2న గాంధీజయంతిని పురస్కరించుకొని పట్టణంలో మాంసం విక్రయాలు జరపకుడదని మున్సిపల్ కమిషనర్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేల మాంసం విక్రయిస్తే వ్యాపారులపై జంతు సంరక్షణ చట్టం, ప్రభుత్వ ఆదేశానుసారంగా చర్యలు తీసుకుంటామన్నారు.

తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక



బోధన్: బోధన్ పట్టణ కేంద్రంలో సోమవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా రెండో మహాసభ మంగళవారం నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మంగళవారం తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా ఓర్సు కృష్ణ, ఉపాధ్యక్షులుగా .జమున, వెంకటేష్, ఫహీంబాయ్, ప్రధాన కార్యదర్శిగా జంబిశెట్టి శంకర్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా నరసయ్య, హైమద్, అఫ్రోచ్‌ఖాన్, కోశాధికారిగా ఎస్‌కే జలాల్, పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

రాజా బహదూర్ వెంకటరామరెడ్డి సొసైటీ ఎడపల్లి మండల నూతన కమిటీ ..

బోధన్: రాజా బహదూర్ వెంకటరామరెడ్డి సొసైటీ ఎడపల్లి మండల నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జనగం మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గురుజల మహేందర్ రెడ్డి, చెల్లెడి చిన్నారెడ్డి, అభంగపట్నం నాగేశ్వర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా పాల్ద బాస్కర్‌రెడ్డి,కార్యదర్శులుగా గాంధారి సురేష్ రెడ్డి, మదిరెడ్డి గోవింద్ రెడ్డి,ప్రచార కార్యదర్శిగా రవీందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జిన్న రాజారెడ్డి, కోశాధికారిగా గాంధారి అనిల్ రెడ్డి, ముఖ్య సలహాదారులుగా పోల మల్కారెడ్డి, పాల్ద రాజారెడ్డి, హుండీ నాగేందర్‌రెడ్డి, తులసిగారి నరేందర్ రెడ్డిలను ఎన్నుకున్నట్టు ప్రతినిధులు తెలిపారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడిగా విఠల్ గౌడ్



బోధన్: ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామానికి చెందిన అమర విఠల్ గౌడ్ నూతనంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అ ధ్యక్షుడిగా నియమాకమయ్యారు. రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కే నాగరాజు సోమవారం నియమా క ఉత్తర్వులు జారీ చేశారు. సంఘ పటిష్టతకు పాటుపడాలని,బహుజనల సమస్యల పరిష్కా రం కోసం పోరాడాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయనకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి పోతంకర్ లక్ష్మీ నా రాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజీత్ సింగ్ ఠాకూర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల మురళి, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.రేవంత్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు న్యాయవాది శ్యాం,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నవాతే ప్రతాప్,పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

రేవంత్‌రెడ్డి మాటలకు మోసపోయిన ప్రజలు

- బాకీ కార్డుతో కాంగ్రెస్ పార్టీని గద్దె దింపడం ఖాయం
- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్: రేవంత్‌రెడ్డి మాటలకు తెలంగాణ ప్రజలు మోసపోయారని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్‌ను కాదని, రేవంత్ రెడ్డిని గద్దెనెక్కించారన్నారు. మంగళవారం ఆయన భీమ్‌గల్ మండలం బడాభీమ్‌గల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ప్రారంభం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడు గద్దె దించుదామా అని బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఒక్కో హామీ ద్వారా ఎంతెంత బాకీ పడ్డారో తెలియజేస్తూ కాంగ్రెస్ బాకీ కార్డును తయారు చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బాకీ కార్డును తీసుకొని గ్రామాలలో కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ఏ వర్గానికి ఎంత బాకీ ఉందో ప్రజలకు తెలియజేస్తారని వెల్లడించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే..

అంతకు ముందు ఆయన మార్గమధ్యలో అక్లూర్ గ్రామ సమీపంలో రోడ్డుపై మక్కలు ఆరబోసిన రైతులతో మాట్లాడారు. వ్యాపారులు ఎంత ధరకు మక్కలు కొనుగోలు చేస్తున్నారో తెలుసుకున్నారు. మద్దతు ధర రావడం లేదని రైతులు తెలుపడంతో, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల రైతులు ఎకరానికి రూ. 30 వేల చొప్పున నష్టపోతున్నారని ఆరోపించారు.

కోలమ్మ కోలో బతుకమ్మ కోలో పాట ఆవిష్కరణ



కోలమ్మ కోలో బతుకమ్మ కోలో పాట పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ, ఎంఈవో

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి సాగర్ రచయితగా, ఉప్లూర్ గ్రామానికి చెందిన సుంకరి విజయ్ కుమార్ నిర్మించిన కోలమ్మ కోలో బతుకమ్మ కోలో పాట ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో జరిగింది. స్థానిక ఎస్ఐ అనిల్‌రెడ్డి, ఎంఈవో ఆంధ్రయ్య, ఐకేపీ ఏపీఎం కిరణ్‌కుమార్‌లు ముఖ్య అతిథిగా హాజరై పాటతో పాటు, పోస్టర్‌ను ఆవిష్కరించారు. పాటలో సాహిత్యంతో పాటు, మేకింగ్ అద్భుతంగా ఉందని అభినందించారు.

మహిళలకు వైద్య పరీక్షలు



హెల్త్‌క్యాంపును పరిశీలిస్తున్న డీఐవో డాక్టర్ అశోక్

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలో ఒడ్డెర కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో డీఐవో (జిల్లా ఇమ్యూనిజైషన్ అధికారి) అశోక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. 123 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ శ్రేయ, యూనిట్ ఆఫీసర్ సాయి, సూపర్‌వైజర్ శాంత, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, ఉన్నారు.

వ్యక్తి నిర్మాణంతోనే దేశ నిర్మాణం



పట్టణంలో మాట్లాడుతున్న డా. దస్తగిరి వారే

బోధన్‌టౌన్(బోధన్): వ్యక్తుల నిర్మాణంతోనే దేశ నిర్మాణం జరుగుతుందని ఆర్ఎస్ఎస్ ఇందూర్ జిల్లా సహ కార్యవాహ పేట గంగారెడ్డి, ఇందూర్ జిల్లా ప్రచార ప్రముఖ్ బౌద్దిక్ డా. దస్తగిరి వారేలు అన్నారు. పట్టణంలోని హనుమాన్, ఏకచక్రనగర్ కాలనీల్లో హనుమాన్ ప్రభాత్ బస్తీ శాఖ, ఏకచక్రనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన, విజయ దశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి వీరు హాజరై ప్రసగించారు. హిందువులలో ఐక్యతను పెంపొందించేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందన్నారు.

హోమాలు..అన్నదానాలు



కొటార్మూర్‌లో చండీ హోమంలో పాల్గొన్న భక్తులు



గోవూరు గ్రామంలో యజ్ఞం ..



రెంజల్‌లోని మండపంలో యజ్ఞం..



మంగళ్‌పహాడ్ లో అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాంచందర్



రుద్రూర్‌లో మహాచండీ హోమం ..

పెర్కిట్/ఆర్మూర్‌టౌన్/వేల్పూర్/నవీపేట/రుద్రూర్/ వర్ని/నందిపేట్/రెంజల్: దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రుల్లో చివరి రోజైన మంగళవారం దుర్గామాత అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద యజ్ఞ హోమాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వాహకులు చేపట్టారు. మహిళలచే సామూహిక కుంకుమార్చన చేయించారు. కొటార్మూర్‌లో దేవీ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో, రుద్రూర్ మండల కేంద్రంలో మహా చండీ హోమం నిర్వహించారు. వేల్పూర్ మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయం, శివోహం దుర్గామండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవదుర్గా అమ్మవారిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దంపతులు, కుటుంబీకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేల్పూర్‌లో బీసీ కాలనీలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ఊరేగిస్తూ అంబేద్కర్ చౌరస్తా వరకు శోభాయాత్ర నిర్వహించారు. వర్ని మండల కేంద్రంలో దుర్గామాత మండపం వద్ద చిన్నారులకు కుమారి పూజ నిర్వహించారు.



వర్నిలో కుమారి పూజ చేస్తున్న మహిళా భక్తులు



కాల్‌పూర్ ఆశ్రమంలో అమ్మవారు



వేల్పూర్‌లో పూజలు చేసిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కుటుంబీకులు

రైతుల అభ్యున్నతే లక్ష్యం



రెంజర్లలో జమ, ఖర్చులు చదివి వినిపిస్తున్న సొసైటీ సీఈవో గంగాధర్



అంకాపూర్‌లో మాట్లాడుతున్న సీఈవో శ్యాం

బోధన్: రైతుల అభ్యున్నతే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లక్ష్యమని సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్ అన్నారు. పాలక వర్గం, సంఘ సభ్యులు ,ఉద్యోగ,సిబ్బంది పరస్పర సహకారం,సమిష్టి కృషితోనే సొసొసైటీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందన్నారు. సోయా, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీ విధాల ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.మంగళవారం సాలూర సొసైటీ మహాజన సభను చైర్మన్ అల్లె జనార్ధన్ అధ్యక్షతన మంగళవారం స్థానిక రైతువేదిక భవనంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు.2024-2025 వార్షిక ఆడిట్ రిపోర్టును సీఈవో బస్వంత్‌రావు ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు. 2025-26 అర్ధ వార్షిక సంబంధించిన జమ ఖర్చుల నివేదికను సీఈవో చదవి వినిపించారు. వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, డైరెక్టర్లు శివకాంత్ పటేల్,రామకృష్ణ, హోట్లప్ప, ముట్టెన్ గంగారాం, దేవేందర్ పటేల్,భూమయ్య,మాజీ చైర్మన్ కన్నె సాయిలు, రైతులు కన్నె సాయరెడ్డి, లోకప్‌గారి లక్ష్మణ్, గంటే వీరేశ్,ఇల్తెపు గంగారాం, దాసరి శంకర్, బండె శివరాజ్,నాగరాజు,సభ్యులు పాల్గొన్నారు.

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల సహకార సంఘంలో చైర్మన్ కోమటి శెట్టి గంగాధర్ అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత మూడు నెలలుగా సహకార సంఘానికి వచ్చిన ఆదాయం, ఖర్చుల వివరాలను చదివి వినిపించారు. వైస్ చైర్మన్ సంతోష్, డైరెక్టర్లు, సీఈవో గంగాధర్, రైతులు తదితరులు న్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ సొసైటీలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ , సొసైటీ చైర్మన్ మార గంగా రెడ్డి అధ్యక్షతన మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో శ్యాం సొసైటీ ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. సమావేశంలో ఆడిటర్ రవీందర్ సింగ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

కార్యదర్శిని బదిలీ చేయొద్దని తీర్మానం

నవీపేట: మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో మంగళవారం జరిగిన మహాజన సభలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు రూపొందించారు. నవీపేట సొసైటీ కార్యదర్శి మహేష్‌గౌడ్‌ను రెంజల్ మండలంలోని నీలా సొసైటీకి బదిలీ చేశారు. పాలకవర్గం రద్దవడంతో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యేవరకు మహేష్‌గౌడ్‌ను ఇక్కడే ఉంచాలని తీర్మానించారు. రూ. 2 లక్షల రుణమాఫీని రైతులందరికీ వర్తింపజేయాలని తీర్మానించారు. రైతులున్నారు.